Reg. No. M. 3453.

# జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4
సంచిక 16

నెల్లూరు - 28-6-35 - శుక్రవారము

సం॥ చందా 4-0-0.

## యుద్ధ సన్నాహములు.

(మా ప్రత్యేక విలేఖరి)

ప్రపంచములో శాంతి అవసరము అవసరము అని గొప్పగొప్ప ప్రభుత్వాలు ఎలుగెత్తి చాటుతూవున్నారు. సుప్రసిద్ధ రాజకీయవేత్తలు శాంతి పతాకమును చేతనుంచుకొని సంచారము చేయుచున్నారు. మహాసభలు, రహస్య సమాధానములు జరుగుచున్నవి. కమిషనులు, పంచాయతీలు, వివాదములను శాంతముగా పరిష్కరించుటకు పూనుకొనుచున్నవి. ప్రతి దొరతనము మరొక దొరతనముతో దినదినము వివిధ విషయములను గురించి, చర్చించుకుంటూనే యున్నవి. వ్యాపార సంవిధానమును గూర్చి, సరిహద్దుల నిర్ణయాన్ని గూర్చి వాయు విమాన సంచారముగురించి, సైనికసంఖ్య పరిమితినిగూర్చి, ఆహార పదార్థముల ఎగుమతులు దిగుమతు గూర్చి, ఈ విధముగ సంబంధములు, చర్చలు జరుపుకొనుచూ, ఒక విధమగు తీర్మానమునకు వచ్చుచునేయున్నారు. ఒకరి విషయము తెలియనివారు మరొకరులేరు ఒక రెరుగరాని రహస్యము మరొకరివద్ద లేదు. ఇట్లుండియు, నవీనకాలమున, నాగరకత యథావిధి చెలరేగెయీ దినములలో, ఫిరంగిస్ఫోట నాద క్ష్వేళ, దండుల ప్రచండ ఘోషములకు జనులు హడలిపోవుచుండిన దినాలను మించి, ప్రజలు నేడు భయపడిపోవుచున్నారు. ఒకవంక గడచిన మహాసంగ్రామ ఘోరఫలితములను చదివితత్ఫలితములకు వణకుచూ, అనుక్షణమునవే అంతెను మించిన భయంకరోప కరణములను తయారుగావించుచూ మారణ మార్గములను పెంచివేయుట తలచినపుడే, అనతి కాలమున లోకమునకు రాగలవిపత్తు ఝల్లుమనిపించుచున్నది. మానవాభ్యుదయమును కోరుచూ, నాగరకతను పోషించేయుటకాను దేశములయొక్క ఆదర్శములు ఎవ్విదియో తెలియదుగాని, వారు యుద్ధ పరికరాభివృద్ధి కొరకు గావించు విశ్వప్రయత్నములు, వెచ్చించు ద్రవ్యమును, గమనించినచో, సులభగ్రాహ్యములు గాగలవు.

ఇంగ్లండు.

1936 సైన్యపు వ్యయము 43,500,000 పౌనులు అనగా 1935కన్న 3,950,000 పౌనులు హెచ్చించిరి. నావికదళము వాయుదళము 5 సంవత్సరములో పూర్తిచేయుటకు బదులు 3 సం॥ లో పూర్తి చేయదలచి, సైనికాధికారుల దిన సర్వీతకాలము హెచ్చింపబడినది. విమానదళమునకు 1936 సంవత్సరములో 3,089000 పౌనులు 1935 కంటె హెచ్చింపబడినవి. శత్రువులచేత ఆకాశమునుండి, ప్రవేశముగల్గిన సంరక్షణ కొరకు 90,000 పౌనులు నిలువచేసినారు. నౌక విమానములకు మాత్రము 1936లో 23851000 పౌనులును, నౌకలకు మాత్రము 1935 కంటె 3,500,000 పౌనులు హెచ్చింపబడినవి. ఇంగ్లండునకు 1020 వాయు విమానములున్నవిగాని సంవత్సరాంతములోగా 1170 అగుచూ, 1936 లో 1310 కి పెంచబడును. హాంకాంగు పట్నమును ప్రపంచములో బలీయమగు విమానాశ్రమునుగా నిర్మింప దలచియున్నది. హాంకాంగు సయాముల మీద ప్రయాణముచేయుటకు ఇంగ్లండు చీనాతో సంప్రదించుచున్నది. సింగపూరు నౌకాశ్రయము బలీయము చేయుటకు 80,000,000 పౌనులు వెచ్చింపబడుచున్నవి. ఈ ఖర్చులకుగా ఆస్ట్రేలియా న్యూజీలెండు, హాంకాంగులు పూనుకొనుచున్నవి 1935 ఖర్చులకుగా స్ట్రెయిట్సు సెటల్మెంట్లువారు 500,000 విరాళము ఇంగ్లండునకిచ్చిరి. ఇదిగాక ప్రతియేట 400,000 బ్రిటిషు సైన్యముకొరకు ఇచ్చుచుండును.

జపాను:—పసిఫిక్ మహాసముద్రములోని కొన్ని ద్వీపములు జపాను అధీనమునమున్నవి. జపానునకివి ప్రాముఖ్యములుగనుక తిరిగి జపానునుండి విడిబడునని ఆశలేదు. అమెరికా తన విమానములను పెంచుచున్నదను మిషచేత తాను 39 విమానములను నిర్మించినది యుద్ధ సామగ్రికి 200 మిలియనుల యెన్నులును వాయు విమాన సంరక్షణకు 250 మిలియనుల ఎన్నులును ఖర్చుపెట్ట దలచినది.

రష్యా:—1934 లో 140 వాయు మార్గములు ఏర్పరుపబడినవి. ఉత్తర, పూర్వోత్తర రష్యాతో నివన్నియు కలుపబడుచున్నవి. ఇండియాదిక్కున వాయు మార్గములను అభివృద్ధి చేయబడుచున్నవి. వాయు విమానములును, ఇంజనులు రష్యావారే తయారు చేసికొనుచుందురు.

ఇటలీ:—1936 విమాన దళము ఖర్చులు 849605000 లైరులు అనగా వేయబడిన అంచనాలకన్న 129,605,000 లైరులు హెచ్చింపబడినవి. ఇక నౌకానిర్మాణమునకు 1936 కు-1,304 881000 లైరులు అనగా (80,00524) ఎక్కువగా వెచ్చింపబడగలవు.

ఫ్రాన్సు:— ప్రతి నౌకాశ్రయము నందును ప్రతి ముఖ్య నగరమునందును యుద్ధ సంరక్షణకుగా ఒక మిలియన్ల ఫ్రాంకులు ఖర్చుపెట్టబడును. 1935 లో 35000 టన్నుల యుద్ధ నౌకయు న్ను 1700 టన్నుల 2 టార్పిడో డిస్ట్రాయరులును నిర్మింపబడును. ఆకాశమునుండి రాబోవు దండయాత్రలనుండి సంరక్షించుకొనుటకు ప్రత్యేక మిలిటరీ డ్రిల్లు నేర్పబడుచున్నది. ప్రతివాడును యీ డ్రిల్లు నిర్బంధముగా నేర్చుకొనవలెను. తప్పినచో, జుర్మానా, లేక శిక్ష విధింపబడును. 1936 లో నౌకా విమానములకు వెచ్చింపబడనున్న ద్రవ్యము ఈ సంవత్సరమే ఖర్చుపెట్టబడును. 1920 సం॥ మొదలు దేశసంరక్షణకు 200 మిలియర్డు ఫ్రాంకులు ఖర్చులు అయినవి. అందులో 100 మిలియర్డులు 1930-34 లో ఖర్చుఅయినవి.

ఉత్తర అమెరికా:—ఉత్తర రాష్ట్రములు సైన్యమునకుగా (ఇప్పుడు 111750) అయితే 165,000 మందినిన్ని, 14000 ఆఫీసర్లను అవసరమనుచున్నారు జాతీయ సంరక్షకులు 210,000 మందిన్ని డ్రిల్లుకాలము ఎక్కువగను చేయుచున్నారు, 120000 మూలబలమును అంతమంది అధికారులును, నావికాధికారులు 1500 ను పెంచుటకు అంచనా వేయబడినది.

అమెరికా సంయుక్త రాష్ట్రములు:— పాన్ అమెరికన్ ఏర్ వేస్ కంపెనీవారు వేక్, మిడ్వే, గామ్ ద్వీపములో తమ వాయువిమానములు, ఇతర పరికరములు ద్రోణములు, అపాయ సమయములలో సైనికాధికారుల అధీనముచేయు షరత్తుల తోటి నిర్మించుటకు దొరతనము వారి వద్దనుండి అంగీకారమును బడసిరి. హావై ద్వీపము నావికాశ్రయము చేయుటకు మిలియను డాలరులు వెచ్చింపబడును. వాయు విమానదళములలో 3 సంయుక్త రాష్ట్రములలోను, 1 పెనామా కాలువ వద్దను, 1 హావై ద్వీపమునను ఉంచబడును. ఆపై నౌకాశ్రయముఖర్చు దీర్ఘాలోచనతో యోచించుకొని, 408 మిలియనుల డాలర్లు అంచనా వేయబడినది. అలాస్కాలో విమానాశ్రయములు 6 నిర్మించుటకు తలపెట్టబడినది. ఇచ్చట ఖనిజములే ఇందలి ప్రాముఖ్యతకు కారణములు.

# చుండిజమీందారు, దివానుగార్లమీద సెక్యూరిటీ కేసు

## ప్రస్తుత జమీను, జమీందారుకు 15 వేలు దివానుకు 6 వేలు.

(మా ప్రత్యేక విలేఖరి)

—కందుకూరు జూలై 22 తేది.

కందుకూరుతాలూకా చుండిజమీందారుగారికి, వారిప్రస్తుతదివానుకు ఈమధ్యవాదములువేర్పడినవి. ఇరువురు తగినపరివారముతో గ్రామాదులకు వెళ్లి శిస్తువసూలు చేయుటకు ప్రయత్నించి యిరువురు పోలీసు సహాయముకోరగా పోలీసువారు యిరువురిమీద కందుకూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కోర్టులో సెక్యూరిటీ కేసును పెట్టి కేసుతీర్మానమగువరకు, జమీందారువద్ద 5 వేలరూపాయలకు మరియిరువురివల్లచెరి 5 వేలరూపాయలకున్ను దివానువద్ద 2 వేలరూపాయలకు, మరియిరువురివల్ల చెరిరెండువేలరూపాయలకు; యింటరం జామీను కాండు ఈనెల 18 తేది కందుకూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటువల్ల తీసుకోబడినది.

వారికిజారీకాబడిన ఆర్డరులో యిట్లున్నది

జమీందారు రాజాకామినేని బంగారు అంకపనాయునింవారిచేత, దివానుభొట్ల సూదూరు రామారావుగారు 26-7-34 తేదిన రిజస్టర్ పౌర్ ఆఫ్ అటర్నీవ్రాయించుకొని తద్వారా యెస్టేటు మేనేజిమెంటు చేయుచుండి ఇటీవల రెండుమాసాలనుండి తగాదావేర్పడినదనియు, తర్వాతపౌర్ ఆఫ్ అటర్నీవరత్తులకు భంగముగా జమీందారు దివానునుడిస్మిసు చేసినాడనియు, అట్లాచేసినా ఎస్టేటురికార్డు దివాను బలవంతముగా తీసుకొనుటకు ప్రయత్నించుచున్నాడనియు, జమీందారుతోపాటు దివానుగూడ పన్నులు వసూలుచేయుచూ ప్యారలల్ గవర్నమెంటును సాగించుచున్నాడనియు, అట్లుచేయుటలో యిరువురికి ఘర్షణ ఏర్పడి శాంతికి భంగకరమగుననియు, ఇటీవల 31-5-35 తారీఖున జమీందారు, దివాను, ఇరువురు పరివారముతో బోగనంపాడు గ్రామము శిస్తువసూలుకు పోయినసందర్భములో ఒకరివల్ల ఒకరికి అపాయముజరుగునని భయపడి ఇరువురు పోలీసుసహాయము కోరినారనియు, ఇట్టిపరిస్థితులలో శాంతికి భంగముకలుగునుగాన ఒకసంవత్సరము వరకు సత్ప్రవర్తన కల్గియుండుటకు జమీందారువల్ల 10 వేల రూపాయలకున్ను, దివానువల్ల 5 వేలరూపాయలకున్ను జామీను ఏలకోరరాదదో తెలుపు కోవలసినదని ఇరువురికి కందుకూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు ఉత్తరువు జారీచేసిరి.

యల్లయపాలెం.

## చంద్రకళా డిపో వారిపై కేసు.

ప్రజల వద్ద 20 వేలు వసూలుచేసి మోసగించిరని.

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా యల్లయపాలెం గ్రామవాస్తవ్యులు చంద్రకళా డిపోకు సంబంధించినవారిని కొందరిని లోగడ అరెస్టు చేసి జామీను మీద విడుదల చేసియుండిరి. ఆసందర్భములో యీ క్రింది ముద్దయిల మీద ప్రజలవద్ద 20 వేల రూపాయలు వసూలుచేసి మోసగించిరని ఇండియన్ పీనల్ కోడ్ 420 (మోసము) 409 (నమ్మక ద్రోహము) సెక్షనుల క్రింద కావలి సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కోర్టులో కలిగిరి సబ్ యిన్ స్పెక్టరు వారివల్ల ఈనెల 15 తేది కేసుపెట్టబడి, కందుకూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కోర్టుకు ట్రాన్స్ఫరు కాబడినది.

ముద్దయిల పేర్లు.

(1) కె. కృష్ణారెడ్డిగారు, (2) పందిపాటి శంకరరెడ్డిగారు, (3) చతుర్వేదుల నారాయణగారు, (4) చాగల్లు ఏజెంటు, (5) ఆత్మకూరు ఏజెంటు, (6) అద్దంకి ఏజెంటు.

(ఒక విలేఖరి)

### విచిత్రతర జ్యోతిషము.

జాతకమున్నా—లేకున్నా—"ప్రశ్న" యని వ్రాసి, సైమ వ్రాయండు. 2 ప్రశ్నలకు ప్రశ్న జవాబులు రు. 1. సం॥ ఫలం రు. 1, జీవితచరిత్ర రు. 3, శ్రీ మేధా అమ్రులాశకల్పితో.

కొత్తఅగ్రహారం, కాసీబుగ్గ పోస్టు. (గంజాం.)

జపానుయొక్క అతిచౌకవస్తువుల పోటీకి తట్టుకోలేక 42 దేశాలుతమవ్యాపారాన్ని కాపాడుకొనుటకై రక్షణ చట్టాలు కావించినాయి.




డాంగ్రే గారి బాలామృతము బలవానమైన బిడ్డలకు వృద్ధియున్ను, బలమున్ను, ఆరోగ్యము, నిద్రను. అన్నిస్థలములందు దొరకును.

వ్రొప్రయిటర్లు:—
కె. టి. డాంగరే అండ్ కో.,

మూలవ్యాధి.

బవాసీర్ సంఘర్ చిరకాలమునుండియున్న వ్యాధిగాని, క్రొత్తదిగాదు. ఎట్టిస్థితిలో యున్ననునొప్పి, జిల, మొలలు, మంటబాధలను మొదటి పూటలోనే నివారణజేయును. ఆపరేషను లేక 3 రోజులలో సంపూర్ణగుణము. గుణమివ్వనిచో సొమ్మువాపసు ఇవ్వబడును. వెల రూ. 3.

చెవుడు.

మా "బధిరోద్ధారక్" తైలము చెవి బాధలకు ఆమోఘమయినది. చెవుడు చెవిలోనీరు, చీము కారుట, పోటు దురద, పుండ్లుమొదలగు వాటిని శీఘ్రముగ పోగొట్టును. వేలకొలది చెవిటివారు యీఔషధముచే గుణమొందిరి. గుణమివ్వని యెడల సొమ్ముతిరిగి యివ్వబడును. వెల రూ 2.

శక్తిసుధా కార్యాలయం, కుంభార్ వాడ 4-వీధి, బొంబాయి, నెం. 4.

పండిత డి. గోపాలాచార్యులువారి

జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతను, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతిత్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, నూతనశక్తి ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

| | | |
|---|---|---|
| ప్రతిషాపులో దొరకును: | పెద్ద సీసా రు | 3_ 4_0. |
| | చిన్న సీసా రు | 1_12_0. |

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు నెం 287, మద్రాసు.

స్టౌ బీడి




ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

Prevail on our special quality chemical diamonds and enjoy contentedly.

ది యిండియన్ కెమికల్ డయిమండు వర్క్సు

(రంగోను డయిమండ్లు తయారుచేయువార్లు.)

హెడ్ ఆఫీసు:—రంగూను.



రంగూనులో ప్రఖ్యాతిచెందిన బర్మీయులచేత తయారుచేయింపబడిన మాయొక్క రంగూను కెమికల్ డైమండ్సు మద్రాసు ప్రెసిడెంసీ నంతటను ప్రఖ్యాతి చెందియుండుటను గురించి అధికముగా తెలుప నక్కరలేదు. ఆనేకులు యితర ప్రదేశములలో తయారైన పోలికరాళ్లను తెప్పించి రంగూను "కెమికల్సు" అని మోసముచేసి విక్రయించుచున్నారు. మరి వారిమాటలకు లోబడక నేడే మాయొక్క యెలక్ట్రిక్ ప్యాక్టరీలో తయారగు నమ్మకమైన రంగూను "కెమికల్ డైమండ్సు" ను తీసి అనుభవించవలెనని కోరుచున్నాము.



మాయొక్క సోల్ యేజంట్లు,

శేటువర్ధాజి తారాచందు కంపెనీ,

బంగారు వెండి నగల వర్తకులు.

నెం. 421, చిన్నబజారు నెల్లూరు.

రంగూను కెమికల్సును వాడదలచినవారు కొద్ది సొమ్ము ఎక్కువయినా మాయొక్క స్పెషల్ క్వాలిటి కెమికల్ డైమండ్సును కొని అనుభవింపుడు

The Cherished Ambition of every Cinegoer has been satisfied by us at last

WE ARE HERE TO GIVE YOU THE BEST ALWAYS



**Georgeous! Gigantic! Glamorous!**

**WATCH THE DATE!!**

*Will Commence Screening in the month of July 35.*

THE

# New Talkie Picture Palace, NELLORE.

(The Perfect Talkie Palace of the day)

Proudly presents.

*Mess. Aurora Film Corporation Film.*

# SatiAnasuya

**IN TELUGU**

Beautiful Songs! With perfect Sound!!

*Tungala Chellapati Row.*
S. P. LAKSHMANASWAMI.
M. GoPALA ROW.
N. KRISHNAMA CHARI.
*Miss D. Koti Ratnam*
" D. LEELA KUMARI.
" D. VENKUBAI.
Miss RANGAPUSHPA CHITRA and others.

Sweetest Songs! Sparkling Dialouges! Melodious music! Magnificent Settings!
Dazzling Technicolours!

తేది ఎదురుచూడుడు !! తేది ఎదురుచూడుడు !!

జూలై నెలలో తప్పక ప్రదర్శింపబడును

## ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు

ముద్దులొలుకు క్రొత్త హాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషను వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం

## సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతిదాయకమగు కథ! కథకు కళలు తెచ్చిన నటులు !!

తుంగల చలపతిరావు
యస్. పి. లక్ష్మణస్వామి.
యం. గోపాలరావు.
యన్. కృష్ణమాచారి.
మిస్. డి. కోటిరత్నం
డి. లీలాకుమారి.
డి. వెంకుబాయి.
రంగపుష్ప చిత్ర



మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు.

నేత్ర పర్వమొనగ్చు చక్కని దృశ్యములు !

మృదుమధురమగు పాటలు ! కోకిల గానమును ధిక్కరించు గానము ! హాయిగొల్పుపాటలు ! అమృతబిందువులవంటి మాటలు !

టి. బాబురావు,
మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్,
ప్రొప్రయిటరు.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రినాయుడు. ... ప్రెస్, గాంధీనగరు, నెల్లూరు.